Happy Independence Day
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి



రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
గురువారం 15 ఆగస్టు 2024

సర్వం సిద్ధం..

- స్వాతంత్ర్య వేడుకలకు సిరిసిల్ల కళాశాల మైదానంలో ఏర్పాట్లు
- సాంస్కృతిక ప్రదర్శనలు.. స్టాళ్లు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం పంద్రాగస్టు వేడుకల్లో జాతీయ పతాకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించనున్నారు. సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిట ఉంచడానికి ప్రభుత్వ శాఖలు స్టాళ్ల ఏర్పాటుకు షామియానాలు సిద్ధం చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ పతాకం ఆవిష్కరణను ఆవిష్కరిస్తారు. 10.10 నిముషాల వరకు గౌరవ వందన స్వీకరిస్తారు. 10.25 వరకు ప్రజలను ఉద్దేశించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందేశం ఇస్తారు. 10.55 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 11.30 గంటల వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి ప్రశంసాపత్రాలు, 11.32 నిముషాలకు కార్యక్రమాలు ముగించనున్నారు.



సిరిసిల్ల కళాశాల మైదానంలో ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ చంద్రయ్య తదితరులు

స్వరాజ్య పోరులో...

- సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జెండా పండుగ



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పరాయి పాలనలో మగ్గుతున్న దేశానికి విముక్తి కల్పించాలనే సంకల్పంతో సాగిన స్వరాజ్య పోరులో సిరిసిల్ల కీలక భూమిక పోషించింది. ఒకవైపు నిజాం నిరంకుశత్వం, మరోవైపు బ్రిటీష్ దాస్య శృంఖలాలపై సిరిసిల్ల నేతన్నలు పోరుబాట పట్టారు. సిరిసిల్లలో జరిగిన ఆంధ్ర మహాసభ చేనేత వస్త్ర రంగంలో కార్మికుల్లో చైతన్యం నింపింది. సిరిసిల్లలో నిర్వహించిన ఆంధ్ర మహాసభ, మహిళ సభలు ఉద్యమం వైపు నడిపించాయి. 1930లో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన మెదక్ జిల్లా జోగిపేటలో మొదటి ఆంధ్రమహాసభ చారిత్రక పోరుకు బీజం వేస్తే రెండవ మహాసభ 1931లో డిసెంబర్‌లో బూరుగుల రామకృష్ణారావు అధ్యక్షతన దేవరకొండలో, 1934లో పులిజాల రంగారావు అధ్యక్షతన ఖమ్మంలో మహాసభ జరిగాయి. ఆ క్రమంలో నాలుగవ ఆంధ్రమహాసభ 1935లో సిరిసిల్లలో భీమకవి నగరంగా మాడపాటి హన్మంతరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో తెలంగాణ యోధులు బద్దంయెల్లారెడ్డి, రామకృష్ణరావు, కెవి రంగారెడ్డి, జెవి నర్సింగారావు, సురవరం ప్రతాపరెడ్డి, రావినారాయణరెడ్డివంటి నాయకులు పాల్గొన్నారు. మహాసభ నిర్వహణలో సిరిసిల్ల తాలూకలోని గాలిపెల్లికి చెందిన బద్దం ఎల్లారెడ్డి ముఖ్య భూమిక పోషించారు. మహాత్మాగాంధీ పిలుపు మేరకు బద్దం ఎల్లారెడ్డి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్లాడు. వేములవాడ భీమకవి నగరంగా నిర్వహించిన మహాసభకు వివిధ ప్రాంతాలనుంచి ఎంతో మంది పాల్గొన్నారు. ఈ మహాసభల స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమాలు కొత్త మలుపు తిరిగాయి.

ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్



సీఎంకు అభినందనలు తెలుపుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు 14: అమెరికా, దక్షిణ కొరియా పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వేములవాడ శాసన సభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించేందుకు విదేశీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుబడులతో స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన నేపథ్యంలో బుధవారం సీఎంను కలిసి అభినందనలు తెలిపినట్లు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో పాటు విదేశాల్లో పర్యటించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును కలసి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో కళాప్రదర్శనలు

కోనరావుపేట, ఆగస్టు 14 : కోనరావుపేట మండల కేంద్రంలో వాహనాల రవాణా త్రైమాసిక ఫీజులు, టాక్స్ బకాయిల చెల్లింపులపై తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం, జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా వాహన టాక్స్‌లు, బకాయిలు వెంటనే చెల్లించి రవాణా శాఖకు సహకరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న టాక్స్‌లు, చెల్లింపులు 50 శాతం పెనాల్టీతో స్వచ్ఛందంగా రవాణా వాహన వినియోగ దారులు చెల్లించాలని సూచించారు. వాహనాల తనిఖీల్లో అధికారులకు టాక్స్ కట్టని వాహనాలు పట్టుబడితే 200 శాతం అధికమైన పెనాల్టీ విధిస్తారన్నారు. టీమ్ లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు ఉన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జిల్లా అధికారులు

సిరిసిల్ల, కలెక్టరేట్, ఆగస్టు 14: ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపడంతో పాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతినిత్యం ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులను పరిశీలించి స్వచ్ఛదనం పచ్చదనం ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం.. పచ్చదనం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూతో సమీక్షించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ నిర్ధారణకు వైద్య ఆసుపత్రిలో రక్త పరీక్షలు ఎక్కువ సంఖ్యలో చేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎవరికైతే దవాఖాన సేవలు అవసరమవుతాయో వారికే అందించాలని పేర్కొన్నారు. రోగులు అందరూ హాస్పిటల్‌లో ఉండాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా ఉంచాలని అవసరమైన కేసులను మాత్రమే అడ్మిట్ అయ్యేలా చూడాలని, అనవసరంగా రక్తం ఎక్కించడం ఇతర మెడిసిన్లు ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను పరిశీలించాలని నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారింట్లో అందరికీ రక్తం పరీక్షలు చేయించి అవసరమైన వైద్యం అందించాలని ఆదేశించారు. గురుకుల విద్యాలయాలు హాస్టల్స్‌ను జిల్లా అధికారులు సందర్శించాలని అక్కడ దోమల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించాలని పిల్లలు ప్రతిరోజు టిఫిన్, భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలని, నిల్వ ఉన్న ఆహారం తీసుకోవద్దని వారికి వివరించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా, అలాగే ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను కొనసాగించాలని ఆదేశించారు. ఇటీవల కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారుల అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం రానున్న నెలల్లో నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మొక్కలకు జియో ట్యాగింగ్ చేసి సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు పరిశుభ్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ దవఖానాల్లో రోగుల సంఖ్యకు అనుగుణంగా బెడ్ల సంఖ్య పెంచాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ వీర బుచ్చయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీబేగ్, అన్వేష్, డీఎంహెచ్ఓ వసంతరావు, డీసీహెచ్ఎస్ పెంచలయ్య, డీఈఓ రమేష్ కుమార్ ఉన్నారు.

ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి?

- వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



వైద్య సేవల గురించి తెలుసుకుంటున్న కలెక్టర్

వేములవాడ టౌన్, ఆగష్టు 13 : ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి? డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగా చేస్తున్నారా..? అంటూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరుపై ఆరా తీశారు. బుధవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగాలను, ల్యాబ్, ఐపీ వార్డు, ఫార్మసీ, పిడియాట్రిక్ వార్డు, ఐసీయూ, ఎంఐసీయూ విభాగాలను పరిశీలించి, ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది జ్వరంతో వస్తున్నారు? ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు? అనే వివరాలను ఆసుపత్రి పర్యవేక్షకులు డా.పెంచలయ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐపి వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆసుపత్రిలో సేవలు ఎలా ఉన్నాయనే వివరాలను ఆరా తీశారు. ఎక్కడి నుంచి వచ్చారు.. ఆసుపత్రికి వచ్చిన ఎన్ని రోజులు అవుతుందని వివరాలు తెలుసుకున్నారు. విష జ్వరాలు, డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ల్యాబ్, కంటి పరీక్షలు, దంత వైద్య, డీఈఐసీ విభాగాలను తనిఖీ చేశారు. ఉత్తమ వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోరారు. తనిఖీల్లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు, పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య, ఆర్ఎంఓ డాక్టర్ సంతోష్‌చారి, డాక్టర్ దీప్తి, డాక్టర్ అనిల్ ఉన్నారు.

విలీన గ్రామాలను పంచాయతీలుగా మార్చాలి



రగుడులో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

సిరిసిల్ల రూరల్, అగస్టు 14 : సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనం చేసిన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలు మార్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాలని విలీన గ్రామాల ఐక్యవేదిక నాయకులు సలేంద్రి బాలరాజుయాదవ్ పోచవేణి శ్రీనివాస్, బెజ్జారపు చందుగౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడు గ్రామంలోని వార్డు కార్యాలయం ఎదుట బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో గ్రామస్థులు, నాయకులు వార్డుల మార్చిన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మార్చాలంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల అర్బన్ మండలంగా మార్చిన ఏడు గ్రామాలను తిరిగి సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం చేసిన తరువాత గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పథకంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు దూరమైపోయారన్నారు. ఎలాంటి ఉపాధి లేకుండా పోవడంతో సిరిసిల్లలో అడ్డామీద కూలీకి పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి విలీనం చేసిన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగ అనిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రజలకు స్వాంతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

తంగళ్లపల్లి, ఆగస్టు 14: తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ తనిఖీ చేశారు. బుధవారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధులపై, డెంగ్యూ జ్వరాలు, వైరల్ ఫీవర్లు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. ల్యాబ్, మందుల నిల్వ, అటెండెన్స్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.

జనవాసాల్లోకి నెమలి

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 14: సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్‌లోని జనవాసాల్లోకి జాతీయ పక్షి నెమలి బుధవారం వచ్చింది. నెమలిని చూసిన స్థానికులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో గీతానగర్‌లో తిరుగుతున్న నెమలిని అటవీశాఖ అధికారులు వచ్చి పట్టుకొని తీసుకెళ్లారు.

బెల్ట్‌షాప్ తొలగించాలని వినతి

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 14: సిరిసిల్ల పట్టణం చంద్రంపేటలో ఉన్న ఓ బెల్ట్‌షాప్‌ను తొలగించాలని ఆ ప్రాంతవాసులు టౌన్ సీఐ కృష్ణను బుధవారం కలిసి విజ్ఞప్తిచేశారు. బెల్ట్‌షాప్ వల్ల ప్రతి రోజు ఇబ్బందులు నెలకొన్నాయని, వెంటనే తీసివేయాలని స్థానికులు కోరారు. బెల్ట్‌షాప్‌ల పేరిట మద్యం విక్రయించరాదని, అనుమతి లేకుండా మద్యం నిల్వ చేస్తే చర్యలు తప్పవని సీఐ తెలిపారు.

గ్రామాల్లో త్రివర్ణ పతాకాల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు బుధవారం త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగుర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

హైడ్రోఫోనిక్స్‌పై శిక్షణ

గంభీరావుపేట, ఆగస్ట్ 14: గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగిల్‌విండో వద్ద హైడ్రోఫోనిక్స్ సాగుపై బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేడీసీసీబీ, దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లెలలోని వ్యవసాయ కళాశాల సహ అధ్యాపకులు భవ్య, డాక్టర్ సతీష్ రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాఫ్స్‌కాప్ ఛైర్మెన్ కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ కొత్త సాగు విధానానికి కేడీసీసీబీ సహకారం ఉంటుందని అన్నారు. కేవలం ఒక్క ఫీట్ స్థలంలో కూడా పెంచగలిగే ఎరోఫోనిక్స్ యూనిట్‌ను అమర్చి రైతులకు కొత్తసాగు విధానాన్ని వివరించారు. తక్కువ స్థలంలో ఎక్కువ పంట ఎటువంటి రసాయనిక మందులు వాడకుండా హైడ్రోఫోనిక్స్ పద్ధతిలో మట్టి లేకుండా కేవలం నీటితో ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు మొక్కలు ఎలా పెంచాలనే విషయాన్ని రైతులకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో దాన్ ఫౌండేషన్ మేనేజర్ మల్లిఖార్జున్ హాజరయ్యారు. గంభీరావుపేటతో పాటు గజసింగవరం, దమ్మన్నపేట, ముస్తాఫనగర్ రైతులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన కోసం కృషి చేయాలి - సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి

ఇల్లంతకుంట, ఆగస్టు 14: యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషిచేయాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి పేర్కొన్నారు. మండలంలోని జవారిపేట గ్రామంలో బుధవారం మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు. గ్రామంలో గంజాయి తాగినా, అమ్మకాలు జరిపినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, హెల్మెట్ ఉండి రోడ్డుభద్రతా నియమాలు పాటించాలని సూచించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాలుగు కిలోల గంజాయి పట్టివేత

సుల్తానాబాద్, ఆగస్టు 14: ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి నాలుగు కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. సుల్తానాబాద్ చెరువు వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఓ వ్యక్తి ద్విచక్రవాహ నంపై ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా నాలుగు గంజాయి ప్యాకెట్లు అభ్యమయ్యాయి. వాటిని కంటా వేయగా నాలుగు కిలోలుగా తేలింది. ఈ మేరకు అతడిని విచారించగా తన పేరు బద్దిపడిగె సంజీవ రెడ్డి అని కరీంనగర్ జిల్లా శంకరపట్నం మం డలంలోని ఎర్కలగూడెం (లింగాపూర్) గ్రామమని ఒప్పుకున్నాడు. ఈ గంజాయిని తన బావ ఒడిశాలో ఉంటున్న రాజారాం ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 13న హుజూరాబాద్‌లో తనకు అందజేశారని చెప్పాడు. బావ ఆదేశం మేరకు ఆ గంజాయిని గోదావరిఖనిలో అప్పగించేందుకు బుధవారం స్వగ్రామం నుంచి బయలు దేరానని తెలిపాడు. సంజీవరెడ్డిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి గంజాయితో సహా బైక్‌ను కూడా సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.



జమ్మికుంటలో నిత్య జనగణమన

● ఏడేళ్లుగా కొనసాగుతున్న జాతీయ గీతాలాపన
● ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రజలు


జమ్మికుంటలో జాతీయగీతం ఆలపిస్తున్న ప్రజలు (ఫైల్)

జమ్మికుంట రూరల్, ఆగస్టు 14: జమ్మికుంటలో నిత్య జనగణమన జాతీయగీతం ప్రారంభమై ఏడేళ్లు కావస్తోంది. ప్రతి రోజు జాతీయగీతం ఆలాపన పూర్తి అయిన తర్వాతే ప్రజలు తమ తమ పనుల్లో నిమగ్నం అవుతున్నారు. నిత్య జాతీయగీతం ఆలాపన కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలు సైతం స్ఫూర్తిగా తీసుకొని ఆయా ప్రాంతాల్లో ప్రారంభించారు. జమ్మికుంట పట్టణంలో 2017 ఆగస్టు 15న నిత్య జనగణమన కార్యక్రమాన్ని అప్పటి సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. గాంధీ చౌరస్తా, మోత్కుల గూడెం చౌరస్తా, సంపత్ పాన్‌షాప్, పాత సిటికేబుల్ వీధి, కొత్తపల్లి, ఆర్టీసీ బస్టాండ్, మడిపల్లి క్రాస్‌రోడ్, ఐబీపీ పెట్రోల్ బంక్, మురళీ థియేటర్, కూరగాయల మార్కెట్, మున్సిపల్ కార్యాల యం, ప్రభుత్వ డిగ్రీ కళాశా ల మైదానం, గణేశ్‌నగర్, రైల్వే స్టేషన్, పంచముఖ హనుమాన్ ఆలయం సమీ పంలో మొత్తం 17ప్రధాన కూడళ్లలో మైకులు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం 7.30గంటలకు దేశభక్తి గీతాలు ప్రారంభించి, సరిగ్గా 8 గంటలకు జాతీయగీతం ప్రారంభి స్తారు. దీంతో ఎక్కడి వారు అక్కడే నిలబడి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకుంటారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది ఇక్కడకు వచ్చి జాతీయగీతం ఆలా పన కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించి ఆకర్షితులయ్యారు. హరియాణా రాష్ట్రంలో ఫరిదా బాద్ జిల్లా మణక్‌పూర్ గ్రామం, పంజాబ్, జమ్మికుంట మండలం నాగంపేట, ధర్మారం, కోరుట్ల, మెట్ పల్లి, గోదావరిఖని, లక్షట్ పేట, జగిత్యాల జిల్లా మెడిపల్లి, ప్రాంతాల్లో జమ్మికుంటను ఆదర్శంగా తీసుకోని నిత్య జనగణ మన జాతీయ గీతాన్ని ఆలపించడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

21 నుంచి ఎల్‌ఎల్‌బీ పరీక్షలు

గణేశ్‌నగర్, ఆగస్టు 14 : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. పరీక్షల షెడ్యూల్‌ను బుధవారం ఆయన విడుదల చేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు.

ఢిల్లీ వేడుకలకు పెద్దపల్లి జిల్లా విద్యార్థులు..


మహ్మద్ అల్ రిషన్


అభిగ్న

ఓదెల, పెద్దపల్లి రూరల్ , ఆగస్టు 14 : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లా విద్యార్థులకు ఆహ్వానం అం దింది. ఓదెల మండలంలోని ఓదెల మోడల్ హైస్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థి పి.అభిగ్న, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు కె.సుజాత వేడుక లకు హాజరుకానున్నారు. అలాగే పెద్దపల్లి మండలం అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి మహ్మద్ అల్ రిషన్‌కు వేడుకల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందించి. విద్యార్థులకు ఆహ్వానం రావడంపై ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

అపహరించి.. అమ్ముకోవాలనుకున్నాడు..

బాలుడి కిడ్నాప్ డీల్ రూ. 1.30 లక్షలు

● మధ్యవర్తితో కుదిరిన బేరం
● నిందితుడికి గతంలో నేర చరిత్ర
● 18 గంటల్లో కిడ్నాప్‌ను ఛేదించిన పోలీస్‌లు


మెట్‌పల్లిలో నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్పీ అశోక్ కుమార్

మెట్‌పల్లి, ఆగస్టు 14(ఇబ్రహీంపట్నం): చిన్నచిన్న దొంగతనాలు చేసుకుంటూ జల్సాలకు అలవాటుపడిన దొంగ ఒక్కసారిగా ఎదగాలనుకున్నాడో ఏమో గాని ఏకంగా బాలుడిని అమ్ముకోవడానికి 1.30 లక్షలకు బేరం కుదుర్చుకొని రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసి పోలీస్‌లకు దొరికి కటకటాల పాలయ్యాడు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడ లో మంగళవారం బాలుడు కిడ్నాప్ అయ్యాడు. పోలీసులు 18 గంటల్లో కిడ్నాప్ కేసును ఛేదించారు. బాలుడి కిడ్నాప్‌కు సంబంధించిన వివరాలను ఎస్పీ అశోక్‌కుమార్ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం వెల్లడించారు. పట్టణంలోని దుబ్బ వాడలో ఈ నెల 13న తన అక్కతో కలిసి కిరాణ కొట్టుకు వెళ్లిన శివ అనే రెండేళ్ల బాలుడి ని గుర్తు తెలయని వ్యక్తి కిడ్నాప్ చేయగా బాలుడి తల్లి దండ్రుల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆరు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా రాత్రి నుంచి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవా రం మధ్యాహ్నం వెంకట్రావ్‌పేట శివారులో జాతీయ రహదారిపై బైక్‌పై బాలుడిని నిందితుడు తీసుకెళ్తున్నట్టు గమనించి వెంబడించి పట్టుకు న్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బాలుడి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాలుడిని సురక్షితంగా పట్టుకుని పోలీస్‌లు తల్లిదం డ్రులకు అప్పగించడంతో పోలీస్‌లకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతాలు తెలిపా రు. జల్సాలకు అలవాటు పడిన ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేటకు చెందిన ఇస్లావత్ నాగేష్ అనే యువకుడు కిడ్నాప్ చేశాడని ఎస్పీ తెలిపారు. నాగేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. బాలుడి కిడ్నాప్ కేసును 18 గంటల్లోనే ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

● **పక్కా ప్లాన్‌తో కిడ్నాప్...:** డబ్బు ఎలాగైన సంపాదించాలనే ఆశతో నాగేష్ పక్క ప్లాన్‌గా బాలుడ్ని కిడ్నాప్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాగేష్ మొదటి నుంచి నేర చరిత్ర కలిగినవాడేనని గతంలో పసుపు దొంగతనం, బైక్‌లు, గొర్లతో పాటు పలు దొంగతనాలకు పాల్పడి నట్లు తెలుస్తోంది. నాగేష్ వ్యవహార శైలిపై విసుగు చెందిన అతడి భార్య గొడవ పెట్టుకుని కూతురుతో కలిసి నాగేష్‌కు దూరంగా ఉంటోంది. కాగ మంగళ వారం సాయంత్రం కిడ్నాప్ చేసిన బాలుడిని పట్టణ శివారులోని అర్బన్ కాలనీ, అమ్మక్కపేట గ్రామానికి సమీపంలో ఉన్న కాలనీలో దాచి పెట్టిన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో తాను పసుపు దొంగతనం చేసి ఉంచిన ఇంటిలోనే బాలుడిని దాచినట్లు సమాచారం. బాలుడిని అమ్మేం దుకు అదే కాలనీకి చెందిన ఓ మహిళ మధ్యవర్తిత్వం వహించి 1.30 లక్షలకు డీల్ కుదిర్చినట్లు తెలుస్తోంది. పక్కా సమాచారంతో పోలీస్‌లు అక్కడికి వెళ్లగా సమాచారం తెలుసుకున్న నాగేష్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీనితో వెంబడించి బాలుడిని పట్టుకున్నట్లు సమాచారం. గతంలోనే నాగేష్‌పై రెండు పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు ఉన్నట్లు తెలిసింది. నిందితుడు బాలుడిని అమ్మేందుకు కోరుట్లకు చెందిన వారితో డీల్ కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.

నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు

● మూడు కేసుల్లో తీర్పులు
● ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి ఏడేళ్ల జైలు
● మరో రెండు కేసుల్లో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష
● సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల క్రైం, ఆగస్టు 14: నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు కేసుల్లో తీర్పులు వెల్లడయ్యాయని, ఈ కేసుల్లో నిందితులైన కొడుకుకు జీవిత ఖైదు, తండ్రికి ఏడేళ్ల జైలు శిక్ష, మరో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష విధించార న్నారు. వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డికి జీవిత ఖైదు, రూ. 5వేల జరిమానా, మరో నిందితు డైన బారాజు నర్సింహారెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ 3 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత తీర్పు ఇచ్చారన్నా రు. వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, ఎమి రెడ్డి రాంరెడ్డి, కనకరెడ్డి, లచ్చిరెడ్డిల మధ్య చాలాకాలంగా భూ తగాదాలు ఉన్నాయన్నారు. మే 25, 2015న దాడుల్లో ఎమిరెడ్డి రాంరెడ్డికి తీవ్రగాయా లై చికిత్సకోసం తరలిస్తుండగా మృతిచెందాడన్నారు. దాడి చేసి రాంరెడ్డి మృతికి కారకులైన తండ్రి కొడుకులైన బారాజు మల్లారెడ్డి, నర్సింహ రెడ్డి లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. ఈ కేసులో అప్పటి సీఐ శ్రీనివాస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా పిపి నర్సింగరావు కేసు వాదించగా 17మంది సాక్షుల ను కోర్టు కానిస్టేబుళ్ల నరేందర్, రమేశ్‌లు కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వ పరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత నేరం రుజువు కావడంతో నిందితులకు జైలు శిక్ష విధించారన్నారు.

● ఓ హత్యాయత్నం కేసులో కోనరావుపేట మండ లంలోని ధర్మారం గ్రామానికి చెందిన గంగుల రమేశ్ అనే నిందితునికి ఏడాది జైలు శిక్ష, రూ. 1100 జరిమానా విధి స్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించారన్నారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు పనిలో భాగంగా టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసే రమేశ్‌ను విధుల నుంచి తొలగించారని, ఇది మనసులో పెట్టుకొని రమేశ్ ప్రాజెక్టు మేనేజర్ చేకూరి కృష్ణంరాజుపై హత్యాయత్నం చేశాడన్నారు. ఈ కేసులో అప్పటి సీఐ పర్శరాములు నిందితుడు రమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ఈ కేసులో పిపి వేముల లక్ష్మీ ప్రసాద్ వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ లతీఫ్ 10మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి రాధి క జైస్వాల్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష, రూ. 1100 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని ఆయన తెలిపారు.

● సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన కావలి లక్ష్మిపై తన భర్త కావలి రాజు కిరోసిన్ పోసి హత్యయత్నానికి పాల్పడ్డాడని, ఈ కేసులో భర్త రాజుకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 100 జరిమానా విధి స్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు ఇచ్చారన్నారు. సమాజంలో నేరం చేసిన వారెవరూ శిక్ష నుంచి తప్పించు కోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయవిచారణ, నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు. మూడు కేసులలో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన పీపీలు వేముల లక్ష్మీ ప్రసాద్, నర్సింగరావులను, సీఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయుడు, కోర్టు కానిస్టేబుళ్లు రమేశ్, మహేందర్, లతీఫ్, హెడ్‌కానిస్టేబుల్ శంకర్, నరేందర్‌లను ఎస్పీ అభినందించారు.

వ్యక్తి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మందాటి గౌరయ్య బుధవారం అదృశ్యమయ్యాడని కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. గౌరయ్య తన భార్య ఇటీవల మృతి చెందడంతో ఒంటరిగా ఉంటున్నాడని పేర్కొన్నారు. కొడుకులకు వేరుగా వేరుగా నివసిస్తున్నారు. బుధవారం వేకువజామున తాను ఉంటున్న ఇంటికి తాళం వేసి గౌరయ్య బయటకు వెళ్లాడు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల వారు, బంధువుల వద్ద ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నామని కుటుంబ సభ్యులు వివరించారు.

14 మందిపై కేసు నమోదు

పాలకుర్తి, ఆగస్టు 14: మండలం పరిధిలోని జయ్యారం గ్రామశివారులోని అంకమెట్టుగుట్ట వద్ద డబ్బులు పెట్టుకొని చిత్తుబొత్త ఆడుతున్న 14 మందిని బుధవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి తెలిపారు. 14 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 75,800 నగదును, 14 సెల్‌ఫోన్లు, 6 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

పెద్దపల్లి/ఇల్లంతకుంట, ఆగస్టు 14: పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరుకు ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టులోకి బుధవారం సాయంత్రం ఆరు గంటల వరకు 3,598 క్యూసెక్కుల నీరు వస్తున్నది. ప్రాజెక్టు నుంచి నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని మిడ్ మానేరులోకి తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.935 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 1.34 టీఎంసీల నీరు చేరింది. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో మధ్యమానేరు నుంచి 6,400 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తుండగా ఎగువన ఉన్న రంగనాయకసాగర్‌కు 3,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

కాకతీయ కాలువకు కొనసాగుతున్న నీటి విడుదల

జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదలను బుధవారం అధికారులు కొనసాగించారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3,000 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలోకి 4,303 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 47.847 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా పాశం తిరుపతి నియామకం


నియామక పత్రాన్ని అందజేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ రూరల్, ఆగస్టు 14: సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పాశం తిరుపతిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమేరకు నియామక పత్రాన్ని బుధవారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొరటాల శివరామకృష్ణయ్య, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

ముత్తారం, ఆగస్టు 14: మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధి రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి ప్రసన్న (17) చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో బాలిక మృతిచెందింది. ఈనెల 10న జ్వరంతో ప్రసన్న తండ్రి నారాయణ ఖమ్మంపల్లికి చెందిన ఓ ఆర్‌ఎంపీ వద్ద వైద్యం చేయించుకున్నారు. అయినా జ్వరం ఎక్కువ కావడంతో హైదరాబాద్‌కు తరలించగా బుధవారం ఉదయం మృతి చెందింది. కాగా, ఖమ్మంపల్లిలోని ఆర్‌ఎంపీ ఇచ్చిన అధిక డోస్ ఇంజక్షన్ వికటించడం వల్లనే తమ కూతురి పరిస్థితి విషమించిందని హైదరాబాద్‌లోని వైద్యులు పేర్కొన్నారని బాలిక తల్లిదండ్రులకు ఆరోపిస్తున్నారు. బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు తన ఇంటి ఎదుట ఆందోళన చేసే అవకాశం ఉందని భావించిన సదరు ఆర్‌ఎంపీ రామగుండం సీపీని ఆశ్రయించాడు. ఈ మేరకు సీపీ ఆదేశాలతో రామగిరి ఎస్సై బాలిక మృతదేహాన్ని తీసుకవస్తున్న అంబులెన్స్‌ను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

దేవాదాయశాఖ అదనపు కమిషనర్ సుప్రియ


బాధ్యతలు స్వీకరిస్తున్న సుప్రియ

కరీంనగర్ కల్చరల్ ఆగస్టు 14: ఉత్తమ సేవల తోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్(ఏసీ)గా అదనపు బాధ్యతలు చేపట్టిన నాయిని సుప్రియ అన్నారు. బుధవారం ఆమె గత ఏసీ ఆకునూరి చంద్రశేఖర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్యలున్నా కార్యాలయంలో సంప్రదిస్తే పరిష్క రించేందుకు కృషి చేస్తానని అన్నారు. మెదక్ జిల్లా ఏసీ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగులు చక్కని సహకారం అందించారని అన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ పాము సత్యనారాయణ, పెద్దపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఈఓలు కందుల సుధాకర్, సదయ్య, నాగుల అనిల్‌కుమార్, ఎండపెల్లి మారుతి, కొన్న కాంతారెడ్డి, వుడుతల వెంకన్న, నాగారపు శ్రీనివాస్, డివి మారుతిరావు, ముద్దసాని శంకరయ్య, ముద్దం విక్రమ్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి


ఇమామ్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గంభీరావుపేట, ఆగస్టు 14 : గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్కాష్‌పల్లి వద్ద రోడ్డుపై వీర్నపల్లికి చెందిన సయ్యద్ ఇమామ్(55) బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. వీర్నపల్లికి చెందిన ఇమామ్ కూలి చేసుకుంటూ జీవించేవాడు. ఎల్లారెడ్డిపేటలో ఉంటున్న తన కొడుకు వద్దకు ఇమామ్ ద్విచక్ర వాహనంపై మంగళవారం వెళ్లి అదే రోజు తిరిగి వీర్నపల్లికి వెళతున్నాని చెప్పి అక్కడి నుంచి బయలు దేరాడు. మరుసటి రోజు తుర్కాష్‌పల్లి వద్ద ఇమామ్ రోడ్డుపై అనుమానాస్పదంగా మృతిచెంది ఉన్నాడు. రోడ్డుపై ఇమామ్ మృతి చెంది ఉండటంతో పోలీస్‌లు వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి బంధువులు అక్కడికి చేరుకున్నారు. ముఖానికి తీవ్ర గాయాలై తలపగిలి ఇమామ్ మృతి చెంది ఉన్నాడని, మృతిపై అనుమానాలు ఉన్నాయని వారు ఆరోపించారు.వాహనం కూడా సంఘటన స్థలం వద్ద లేదని మృతుడి కొడుకు భాష పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. పూర్తి స్థాయిలో విచారణ చేసి, తన తండ్రి మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఎస్ఐ రాంమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట రూరల్, ఆగస్టు 14: మండలంలోని గండ్రపల్లిలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 16.25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన చింతల ప్రసాద్ ఆటోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్‌లు తనిఖీ చేయగా రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు.

విద్యార్థులు లేఖ రచన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



ఎల్లారెడ్డిపేట పాఠశాలలో ఉత్తరాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: విద్యార్థులు లేఖ రచన నైపుణాన్ని పెంపొందించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహరాచారి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడి పిల్లల సృజనాత్మకత రచనా కార్యశాలలో భాగంగా 'అవ్వ తాతలకు ఉత్తరం రాద్దాం రండి'పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. లేఖ రచనపై మెలకువలను వివరించారు. పాఠశాలలోని 25 మంది విద్యార్థులు ఉత్తరాలను రాసి స్థానిక తపాలా కార్యాలయంలో పోస్టు చేశారు. ఈ నెల 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు పుస్తకాలను అందించనున్నామని హెచ్ఎం మనోహరచారి పేర్కొన్నారు. ఇద్దరు విద్యార్థుల ఉత్తమ లేఖ రచనలను రాష్ట్ర స్థాయికి పంపించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్లు బిక్కునాయక్, అంజన్‌రెడ్డి, రమేశ్, ఉపాధ్యాయులు హన్మాండ్లు, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, గోపి, శ్రీనివాస్, రాజమల్లు, ఇబ్రహీం, శ్రీకాంత్, రమేశ్,రాజు, శైలవతి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: ఎల్లారెడ్డిపేట మండలం పదిర, హరిదాస్‌నగర్, వెంకటాపూర్, అల్మాస్‌పూర్ గ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక నిధుల కింద చేపట్టిన పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 15న మూడో విడత రుణ మాఫీ చేయనున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో సంబరాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, లింగాగౌడ్, రాంరెడ్డి, బాబు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, మల్లారెడ్డి, గంగయ్య, పర్శరాములు, తిరుపతిరెడ్డి, దేవయ్య, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

ఇల్లంతకుంట, ఆగస్టు 14: మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. గత విద్యాసంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు కట్ట నర్సింహారెడ్డి పారితోషికాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మధూకర్, దేవరాజం, పాఠశాల కమిటీ చైర్మన్ గాదె స్వప్నలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే సీపీఐ లక్ష్యం

ఇల్లంతకుంట, ఆగస్టు 14: కార్మిక, కర్షకుల హక్కుల సాధనే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తుందని జిల్లా కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. మండలంలోని పొత్తూర్ గ్రామంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐని గ్రామగ్రామాన విస్తరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిరుపేదల భూములను లాక్కొని వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు అన్నిరకాల వరిధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణాలతో నష్టపోయిన నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న పొత్తూర్ గ్రామంలో సీపీఐ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి కేంద్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్ తదితరులు హాజరవుతున్నందున అన్ని గ్రామాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్, నాయకులు మీసం లక్ష్మన్, తాండ్ర ఎల్లయ్య, దొమ్మాటి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట ఆగస్టు 14: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఖీమ్యానాయక్ అన్నారు కోనరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను గదులను సామాగ్రిని పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్, అంబులెన్స్ అవసరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు ఫీవర్ సర్వేలు జాగ్రత్తగా చేయాలని అన్నారు ఆయన వెంట డిఎం హెచ్ ఓ వసంతరావు ప్రోగ్రామ్ అధికారి దివ్య డిపిఓ ఉమాదేవి, వైద్యాధికారి వేణుమాధవ్, తహసిల్దార్ విజయప్రకాశ్‌రావు, వైద్య బృందం సువర్ణ, రషీద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు

కోనరావుపేట, ఆగస్టు 14: రాష్ట్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రజలకు సేవలు అందించడంలో విజయవంతంగా కొనసాగుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్ర చైర్మన్ శోభ అన్నారు. మండలంలోని నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకును నూతన భవనంలోకి మార్చగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 430 శాఖలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 28 వేల కోట్ల లావాదేవీలు కొనసాగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ శేషాద్రి, ఎల్‌డిఎం మల్లికార్జున్, సిఎస్ఎం శ్రీనివాస్, ఆర్ఎం రాజనరేంద్ర పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఇరువర్గాల ఘర్షణ

● ముగ్గురికి గాయాలు

చందుర్తి, ఆగస్టు 14: జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన విందులో ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తడంతో ఒకరికి తీవ్రగాయాలు కాగా ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన భూమయ్య, మధు అనే యువకులు ఒకరిపై ఒకరు బండరాయి, గడ్డపారలతో దాడి చేసుకున్నారు. భూమయ్య తలకు తీవ్ర గాయం కాగా, జి.మధు, ఆర్.మధులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



వేములవాడలో జాతీయ గీతాలాపన చేస్తున్న నాయకులు, విద్యార్థులు



వేములవాడలో జాతీయ జెండాతో విద్యార్థులు



చిన్నబోనాలలో జాతీయ జెండాలతో ర్యాలీ

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ఆగస్టు 14 : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ కోరారు. భారత స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో కలిసి నాయకులు, స్థానికులు జాతీయ గీతం ఆలపించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలని ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, డాక్టర్ రాధాకిషన్, శ్రీ సన్నిధి వెంకటకృష్ణ, మోటూరి మధు, కోల కృష్ణ స్వామి, వివేక్‌రెడ్డి, మైలారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● సిరిసిల్ల రూరల్ : హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చిన్నబోనాల గ్రామంలో కౌన్సిలర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, బీజేపీ నాయకులు బుధవారం జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీ తీశారు. ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను కట్టారు. కార్యక్రమంలో బైరిని వేణుగోపాల్‌యాదవ్, మెదు దుల దేవరాజు, పడిగే సురేష్, గోస్కుల పర్శరాములు, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలికోట చరణ్, ఇటికల రాజు, ఇటికల మహేందర్, మ్యాకల సురేష్, సిలివేరి ప్రశాంత్, కోసిని వినయ్, కోడం భవిత, కన్నేరు అరుణ్, నాగుల శ్రీనివాస్, జంగం కిషన్ రెడ్డి, మల్ల ఆశీర్వాద్, గుర్రం రంజిత్, జీవన్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ పెద్దూర్ తిరుపతి, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● గంభీరావుపేట: మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు రమేష్, సర్వోత్తం, నర్సింలు, నాగరాజు తదితరులు ఉన్నారు.



తంగళ్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

న్యాయవాదుల దీక్షలు విరమణ

● న్యాయవాదులు, పోలీసుల చర్చలు సఫలం ● కోర్టు విధులకు హాజరయ్యేందుకు న్యాయవాదుల అంగీకారం

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 14: జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్‌లలో కోర్టు ఉత్తర్వుల అమలులో పోలీసుల నిర్లక్ష్యాన్ని , కక్షిదారులు, న్యాయవాదులపై అక్రమ కేసుల బనాయింపును నిరసిస్తూ గత 14 రోజులుగా చేపట్టిన న్యాయవాదుల ఆందోళనలు, రిలేనిరాహారదీక్షలు విరమించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కోర్టు హాలులో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ మురళీకృష్ణలు సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డోర్నాల లక్ష్మారెడ్డి, గుడిసె సదానందం, కార్యదర్శులు వెంకటి, రజనీకాంత్‌లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులతో జరిపిన చర్చలు ఫలించాయి. ఈ చర్చల్లో భాగంగా సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం చేసుకోరాదని, కోర్టు ఉత్తర్వులను గౌరవించాలని, ఇంజక్షన్ ఉత్తర్వులు పొందిన వ్యక్తులపై, న్యాయవాదులపై పెట్టిన క్రిమినల్ కేసులను నిష్పక్షపాతంగా విచారణ చేయాలని, వీటన్నింటిపై జిల్లాలోని అన్ని ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాదులు పోలీసు అధికారుల ఎదుట డిమాండ్‌లు పెట్టారు. ఈ డిమాండ్‌లను ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఇద్దరు డీఎస్పీలు సానుకూలంగా స్పందించి అంగీకరించారు. న్యాయవాదుల డిమాండ్‌లపై పోలీసు అధికారులు అంగీకరించడంతో రెండు రోజులుగా చేపట్టిన రిలేనిరాహారదీక్షలు న్యాయవాదులకు మ్యాక్స్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు నిమ్మరసం ఇవ్వడంతో విరమించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డోర్నాల సంజీవరెడ్డి, గుడిసె సదానందంలు మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు చర్చలు జరిపి తాము పెట్టిన డిమాండ్‌లను అంగీకరించినందున దీక్షలు, ఆందోళనలు విరమించి ఈ నెల 19న సోమవారం నుంచి న్యాయవాదులు కోర్టు విధులకు హాజరు అవుతారని చెప్పారు. గత 14 రోజులుగా కక్షిదారులు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ ఫైట్ ఫర్ సివిల్ రైట్స్ ఉద్యమం చేసి విజయం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, వసంతం, రవీందర్ రావు, నాగుల సత్యనారాయణ, బిట్ల విష్ణు, గుడ్ల కిషన్, వేణు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



దీక్షలు విరమిస్తున్న న్యాయవాదులు

స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

సిరిసిల్ల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం సాయంత్రం జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీవో రమేష్, డీపీఆర్వో శ్రీధర్‌లు పరిశీలించారు. గురువారం వేడుకల్లో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు జరిగే విధంగా పర్యవేక్షించారు. జాతీయ జెండా అవిష్కరించే స్థలం, స్టేజీ, వీఐపీ, ప్రజల గ్యాలరీలతో స్టాల్‌ల కోసం సిద్ధం చేసిన వాటిని పరిశీలించారు. పరిశీలనలో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

కోనరావుపేటలో బంద్ విజయవంతం

కోనరావుపేట, ఆగస్టు 14: సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ అంటూ కోనరావుపేట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా బందు చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బాలుడికి పాముకాటు

● చికిత్స పొందుతూ మృతి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని బాలుడు చిత్తారి అఖిల్(9) మూడు రోజుల క్రితం పాముకాటుకు గురై వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. వారి కథనం మేరకు.. గ్రామంలోని చిత్తారి శంకరవ్వ భర్త రాజు తొమ్మిదేళ్ల కిందట మృతి చెందాడు. అప్పటి నుంచి కొడుకులు లక్కి, అఖిల్‌తో గ్రామ శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో గుడిసె వేసుకుని జీవిస్తోంది. ఇనుప సామాను సేకరిస్తూ పిల్లలను సాకుతోంది. అఖిల్ మూడు రోజుల కిందట ఆరు బయట ఆడుకుంటున్న క్రమంలో పాటు కాటుకు గురయ్యాడు. అస్వస్థతకు లోనవడంతో కుటుంబ సభ్యులు మొదట సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడం వల్ల కరీంనగర్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులుగా చికిత్స పొందుతున్న అఖిల్ చనిపోయాడు. కొడుకు పాముకాటుతో మృతి చెందడంతో తల్లి శంకరవ్వ కన్నీరుమున్నీరుగా రోధిస్తోంది. అంత్యక్రియలు నిర్వహించడానికి చేతిలో చిల్లిగవ్వ లేక దిక్కులు చూస్తోంది. పేదరికంలో మగ్గుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బాలుడిపై కుక్క దాడి ఘటనలో ముగ్గురికి మెమో

చందుర్తి, ఆగస్టు 14: చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో అరుష్ అనే బాలుడిపై కుక్క దాడి చేసిన సంఘటనలో బుధవారం ఐసిడిఎస్ సౌందర్య విచారణ చేపట్టారు. బాలుడి ఇంటికి వెళ్లి పరామర్శించి, విచారణ జరిపారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, అంగన్వాడి టీచర్ పద్మ, ఆయా లచ్చవ్వలకు మెమోలు జారీ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ సుచరిత పాల్గొన్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

చందుర్తి, అగస్టు 14: మండలంలోని కట్ట లింగంపేట గ్రామంలో జోరుగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. ఒర్రెలు, వాగుల నుంచి అక్రమార్కులు ఇసుక రవాణాను జోరుగా కొనసాగిస్తున్నారు. ఒర్రెలు, వాగుల నుంచి ఇసుకను తీయడం మూలంగా భూగర్భ జలాలు అడుగంటి సాగునీరుకు ఇబ్బందులు తలెత్తుతాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

చందుర్తి, అగస్టు 14: మండలంలోని మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వతరగతిలో ప్రవేశం పొందిన 40 మంది విద్యార్థులకు స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో టై, బెల్ట్ ఐడి కార్డ్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శరత్‌చంద్ర, ఉపాధ్యాయులు,స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

● వీర్నపల్లి: వీర్నపల్లి మండలం గర్జనపల్లి, బంగిరెడ్డి తండా ఎంపీపీఎస్‌లలో పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చగారి రాకేష్ గౌడ్, బానోతు రవి నాయక్‌లు టై, బెల్ట్, ఐడి కార్డులను అందించారు. ప్రధానోపాధ్యాయులు సునీత, అశోక్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

వేములవాడ, ఆగస్టు 14: వేములవాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేష్ చేతుల మీదుగా సుమారు 140 మంది కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ వేములవాడ పట్టణం పరిశుభ్రంగా ఉండడానికి పారిశుధ్య కార్మికులు అంకితభావంతో పనిచేయడమే కారణమని అన్నారు. కొవిడ్ వంటి విపత్కర పరిస్థితిలో ప్రాణాలకు సైతం తెగించి వారు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. కార్మికుల కృషివల్ల గతంలో జాతీయ స్థాయిలో స్వచ్ఛత అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు నరాల శేఖర్, గోలి మహేష్, సిరిగిరి రామ్ చందర్, ఇప్పపూల అజయ్, అన్నారం ఉమ, మేనేజర్ సంపత్ రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి



సిరిసిల్లలో జనం మేల్కొలుపులో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 14: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ కోరారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం రాత్రి సీఐటీయూ ఆధ్వర్యంలో ఆగస్టు 14న జన జాగరణ కార్యక్రమాన్ని చేపట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులకు ఉపాధిని దూరం చేసేందుకు కార్మిక చట్టాలను చేసి నాలుగు లేబర్ కోడ్‌లను ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అంటగడుతూ ప్రజా వ్యతిరేకవిధానాలను అవలంభిస్తోందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సీఐటీయూ నాయకులు అన్నల్‌దాస్ గణేష్, సిరిమ ల్ల సత్యం, నక్క దేవదాస్, కుమ్మరికుంట కిషన్, ఉడుత రవి, ఒగ్గు గణేష్, సబ్బని చంద్రకాంత్, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కోనరావుపేట, ఆగస్టు 14 : కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కటకం సుదర్శన్ కు రూ. 28500, వెంకటేష్ కు రూ. 10500 మంజూరు కాగా లబ్ధిదారులకు అందజేశారు. చెక్కు ల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

● చందుర్తి: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపటి రామస్వామి అన్నారు. చందుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14: ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముత్యాల చంద్రం కుటుంబానికి స్థానిక యువసేన యువజన సంఘం సభ్యులు బుధవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, దేవేందర్, దేవరాజు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్‌లో నిర్వహించిన రామగిరి తిరుపతిరావు వర్ధంతి కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, కాంగ్రెస్ నేత గాంధీరావుతో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు.

విద్యార్థులకు ఉచిత బస్ పాసుల పంపిణీ

చందుర్తి, ఆగస్టు : చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను మర్రిగడ్డ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దూది శ్రీనివాస్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. పాఠశాలలోని సంవత్సరాలకు విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బస్సు విలేజ్ ఆఫీసర్స్ రవీందర్, పురుషోత్తం, శ్రీనివాస యాదవ్, పాల్గొన్నారు.

పాఠశాలలకు సామగ్రి వితరణ

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 14: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్‌తో పాటు ఆటోమేటిక్ టైమర్ స్కూల్ బెల్‌లను బుధవారం పలువురు అందించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విడుగురాళ్ల బాలరాజుగౌడ్ రూ.40 వేల విలువైన మైక్‌సెట్‌ను అందించగా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంగ ప్రశాంత్ రూ. 10 వేల విలువైన ఆటోమేటిక్ టైమర్ స్కూల్ బెల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వెంకంపేట ప్రాథమిక పాఠశాలకు కొక్కుల నర్సయ్య రూ. 12 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోర దామోదర్, ఉపాధ్యాయులు గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య, గాజుల నర్సయ్య, కోడూరి మల్లేశం పాల్గొన్నారు.

పరామర్శ

ముస్తాబాద్, అగస్టు 14: జిల్లా కోఆప్షన్ మాజీ మెంబర్ ఎండీ సర్వర్‌పాషాకు పితృవియోగం జరిగింది. సర్వర్‌పాషా తండ్రి బాబిమియా అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులను నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, సెస్‌డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు, కొమ్ము బాలయ్యలు పరామర్శించారు.